


నేటినుంచి టిడిపి మహానాడు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -78 మంగళవారం 27 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## 1000 దాటిన కరోనా కేసులు...

### ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు

దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు

కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ

క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి




2లో

## ఈసారి ముందుగానే నైరుతి

ఏపీలో ప్రవేశించిన నైరుతి

రుతుపవనాలు: ఏపీఎస్డీఎంఏ

అధికారిక ప్రకటన

మే 24నే కేరళను తాకిన వైనం

ఏపీలోనూ

ముందుగానే ఎంట్రీ



2లో

## ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం..

త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు..

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



2లో.

## భారత్‌తో శత్రుత్వమే
# పాక్ ఏకైక లక్ష్యం

### కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ

పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి

దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం



2లో

## ప్రభాకర్‌రావుకు బిగ్ షాక్



రాజకీయ శరణార్థిగాఆశ్రయం కల్పించడానికి నిరాకరించిన అమెరికా

అమెరికాలోతలదాచుకుంటున్న

ఫోన్‌ట్యాపింగ్ కేసుప్రధాన నిందితుడు

ఇక ఆయననుఇండియాకు రప్పించడం

మరింత సులువు

ఇప్పటికే ఆయనపాస్‌పోర్టు రద్దు చేసిన

కేంద్రం రెడ్ కార్నర్

నోటీసు జారీ చేసినఇంటర్‌పోల్

హైదరాబాద్ : రాష్ట్రంతో దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబి మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావుకు అమెరికాలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనను రాజకీయ శరణార్థిగా పరిగణించాలంటూ ఆయన పెట్టుకున్న అభ్యర్థనను అమెరికా ప్రభుత్వం తిరస్కరించింది.ు. మిగతాది 2లో...

## మంత్రివర్గ విస్తరణకు
# రాహుల్ ఓకే



త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

న్యూఢిల్లీ,**మే26(జర్నలిస్ట్ వార్త):**

ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. మిగతాది 2లో...

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు



ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం

ఈ నెల 28న విచారణకు రావాలని నోటీసులో వెల్లడి

ప్రస్తుతం యూకే, అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్

తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని సమాధానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఈ నోటీసులు పంపించారు.ఫార్ములా ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ అధికారులు నిర్ణయించారు.మిగతాది 2లో...

## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు

ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క భేటీ



హైదరాబాద్,**మే26(జర్నలిస్ట్ వార్త):**

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారుః .మిగతాది 2లో...

## అందాల పోటీలకు 200 కోట్లు రైతన్నలకు మాత్రం మొండిచేయి

- ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు



2లో.

## దయ్యాలకు నాయకత్వం వహిస్తున్న
# కెసిఆర్ దేవుడెట్లయితడు?

రాష్ట్రంలో కాంగ్రెస్‌అమలు చేస్తున్న పథకాలు దేశానికేరోల్‌మోడల్

గిరిజనుల గురించిగత పదేళ్లలో ఒక్కసారైనా ఆలోచనలు చేశారా?

డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క

అచ్చంపేట/బల్మూరు:**మే26(జర్నలిస్ట్ వార్త):**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేటలో సోమవారం పలు విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి, మరికొన్ని సబ్ స్టేషన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బల్మూర్ మం డలం. గట్టుతుమ్మెన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..ప్రజలు కోరుకు న్న ప్రజా పాలనలలో దెయ్యాలకు నాయకత్వం వహించిన కెసిఆర్ దేవుడు ఎలా అవుతారని.. ఆయనను రాష్ట్రం పొలిమేరకు తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని



సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చుట్టూ దె య్యాలు ఉన్నాయని ఆయన కూతురు కవిత చె బుతోందని.. కానీ ఎన్నికల ముందే రాష్ట్ర ప్రజ లు ఆ దెయ్యాలను వదిలించుకొని ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది..



ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం

**న్యూఢిల్లీ,మే26(జర్నలిస్ట్ వార్త):**
దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.
"విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు



బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.
పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.
పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధ్రువీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం.. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు..

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**(హైదరాబాద్):మే26(జర్నలిస్ట్ వార్త):**
అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపధ్యంలో ఆధార్-ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్,పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్,ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపధ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

# అందాల పోటీలకు 200 కోట్లు

## రైతన్నలకు మాత్రం మొండిచేయి -కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,మే26(జర్నలిస్ట్ వార్త):** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు.
కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు




మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

# ఈసారి ముందుగానే నైరుతి

**న్యూఢిల్లీ,మే26(జర్నలిస్ట్ వార్త):**
వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ముందుగానే దేశంలోకి ప్రవేశించి, కేరళ అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అడుగుపెట్టాయి. రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలోకి సోమవారం ప్రవేశించడంతో వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ సమయం కంటే ఎనిమిది రోజుల ముందుగా, మే 24వ తేదీనే కేరళ తీరాన్ని తాకాయి. గతంలో 2009వ సంవత్సరం మే 23న సాధారణం కంటే ముందుగానే రుతుపవనాలు కేరళను పలకరించినట్లు వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 16 సంవత్సరాల తర్వాత రుతుపవనాలు మరోసారి ముందుగా పలకరించాయి. ఇవి సోమవారం నాటికి రాయలసీమ ప్రాంతమంతటా విస్తరించాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇవి ప్రవేశించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో, రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రుతుపవనాల రాకతో రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. రైతులు ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్నారు. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలు నిండుతాయని, వ్యవసాయానికి, తాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు ఆశిస్తున్నారు. అధికారులు కూడా రుతుపవనాల కదలికలను నిశితంగా పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారు.

# 1000 దాటిన కరోనా కేసులు...

**న్యూఢిల్లీ,మే26(జర్నలిస్ట్ వార్త):**
భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

(మొదటి పేజి తరువాయి)
ఈ క్రమంలో, ఈ నెల 28వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులో స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతం కేటీఆర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం యూకే, అమెరికాలో ఉన్నారు.
ఈ నేపథ్యంలో, ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. తాను విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతానని ఆయన ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు.
రాజకీయ వేధింపుల్లో భాగంగానే తనకు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని అన్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చిందని, అందుకే ఆయన కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని తెలిపారు. నోటీసులపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.

# మంత్రివర్గ విస్తరణకు రాహుల్ ఓకే

(మొదటి పేజి తరువాయి)
అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ- ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

# ప్రభాకర్‌రావుకు బిగ్ షాక్

(మొదటి పేజి తరువాయి)
ఈ పరిణామంతో ఆయనకు న్యా యపరమైన చిక్కులు మరింత పెరిగినట్లయింది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనపై ఈ కేసులు బనాయించారని ప్రభాకర్‌రావు తన పిటిషన్‌లో పేర్కొన్నప్పటికీ, అమెరి కా అధికారులు ఆయన వాదనను అంగీకరించలేదు. ఇదిలా ఉండగా, ఈ కేసు విచారణలో భాగంగా జూన్ 20వ తేదీలోగా తమ ఎదుట హాజరు కావాలని తెలంగాణ పోలీసులు ప్రభాకర్‌రావుకు గతంలోనే నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. ఆయన పోలీసుల విచారణకు సహకరించకపోవ డంతో, ఆయన్ను పరారీలో ఉన్న నేరస్థుడిగా (ప్రకటిత నేరస్థుడు) ప్రకటించాలని కోరుతూ సిట్ అధికారులు నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. దీనికి న్యాయస్థానం కూడా సానుకూలంగా స్పందించింది. జూన్ 20వ తేదీలోగా దర్యాప్తు అధికారి ముందు హాజరు కావాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పోలీసులు ఆయన ఇంటి గోడకు నోటీసులు కూడా అంటించారు. నిర్దేశిత గడువులోగా హాజరు కాని పక్షంలో, ఆయనను పరారీలో ఉన్న నేరస్థుడిగా ప్రకటిస్తామని నాంపల్లి కోర్టు హెచ్చరించింది. ఒకవేళ అలా ప్రకటిస్తే, ప్రభాకర్‌రావుకు సంబంధించిన ఆస్తులను జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థలకు లభిస్తుంది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావును తిరిగి భారతదేశానికి రప్పించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం అమెరికాకు చెందిన హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికారుల సహాయం తీసుకుంటున్నారు. ప్రభాకర్‌రావును విచారిస్తే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. భారత్‌కు తిరిగి వచ్చి విచారణను ఎదుర్కొనేందుకు ఇష్టపడని ప్రభాకర్‌రావు, అమెరికాలో రాజకీయ ఆశ్రయం కోసం ప్రయత్నించారు. అయితే, ఆయన అభ్యర్థనను అక్కడి ప్రభుత్వం తిరస్కరించడంతో ఆయనకు అన్ని దారులూ మూసుకుపోతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
మంగళవారం 27 మే 2025

# గిరిజన రైతుపై ఎస్సై దౌర్జన్యం

- 20 ఏళ్ల కింద కొన్న భూమిపై ప్రస్తుతం ఫిర్యాదు
- తన భూమి లోంచి విక్రయించిన వారికి దారి ఇవ్వాలని హుకుం
- మాట వినలేదని దాడి, రైతు కాలు ఫ్యాక్చర్

**పర్వతగిరి/మే26( జర్నలిస్ట్ వార్త):** ఎప్పుడో 20 సంవత్సరాల కింద కొన్న భూమి విషయంలో ప్రస్తుతం ఫిర్యాదు రావడంతో రైతును ఎస్ఐ పిలిచి మందలించి దౌర్జన్యంగా దాడి చేసిన సంఘటన పర్వతగరిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని ఏనుగల్లు గ్రామ శివారు గూగులోతు తండాకు చెందిన మూడు శంకర్ అనే వ్యక్తి తన బంధువులైన మూడుపూల్ సింగ్, మూడు రాజుల వద్ద 20 ఏళ్ల క్రితం ఎకరం నర భూమిని కొనుగోలు చేశారు. ఈ క్రమంలో తాజాగా కొనుగోలుదారుడు ఫిర్యాదు చేయడంతో రైతు శంకరును ఎస్ఐ ప్రవీణ్ కుమార్ స్టేషన్ కి పిలిపించారు. తనతో ఇద్దరు పెద్ద మనుషులను తీసుకొని స్టేషన్కు వచ్చిన శంకర్ను నానా బూతులు తిడుతూ ఎస్సై దాడి చేశారు. బూటు కాలుతో రైతు కాలుపై తీవ్రంగా తన్నడంతో రైతు కాలుకు ప్యాక్చర్ అయింది. దీంతో చికిత్స నిమిత్తం ఎంజీఎం కి వెళ్లి చికిత్స పొందారు. తన తప్పు ఏం లేకున్నా ఎస్ఐ తనపై దౌర్జన్యంగా దాడి చేశాడని రైతు వాపోయారు. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





# ధాన్యం తగులబెట్టి రైతుల నిరసన

**పర్వతగిరి/మే26( జర్నలిస్ట్ వార్త):** మండలంలోని బూరుగుమల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులు ఆందోళన చేశారు. కాంటాలు నిర్వహించకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం సమీపంలో కల్లెడ, బూర్గుమల్ల గ్రామాల ప్రధాన రోడ్డుపై ధాన్యం తగలబెట్టి ఆందోళన చేపట్టారు. ధాన్యం ఎక్కువ కావడంతో దించుకోవడానికి మిల్లర్లు ఆసక్తి చూపెట్టడం లేదని, ప్రైవేట్ వ్యక్తుల దగ్గర విక్రయించుకోవాలని నిర్వాహకులు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. సుమారు 30, 35 రోజుల వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వేచి ఉన్నామని, ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల వద్ద విక్రయించుకోవాలని చెప్పడంతో తమ పరిస్థితి దిక్కుతోచని విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు పూర్తి చేయాలని రైతుల డిమాండ్ చేశారు.

# విత్తన దుకాణాల తనిఖీ

**పర్వతగిరి/మే 26( జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలంలో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల యొక్క సంయుక్త ఇన్స్పెక్షన్ లో సోమవారం వివిధ విత్తన దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా వారి యొక్క లైసెన్సులు వాటి గడువు తేదీ స్టాక్ రిజిస్టర్లను బిల్ బుక్కులను తనిఖీ చేయడం జరిగింది. వారి దగ్గర ఉన్న పత్తి విత్తన స్టాకులు అధికృత డిస్ట్రిబ్యూటర్ల నుండి వచ్చాయా లేదా సరియైన పర్మిషన్ ఉన్నాయా లేదా అనేది పరిశీలించడం జరిగింది. విత్తన చట్టం ప్రకారము వారు అన్ని అనుమతి పత్రాలు మెయింటైన్ చేయాలని స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్కులు సంబంధిత వ్యవసాయ అధికారి దగ్గర సర్టిఫికేషన్ చేయించుకోవాలని దీనిలో ఏమాత్రం తేడా వచ్చినా విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాలు గాని అమ్మినట్టు తెలిస్తే వారిపై పిడి ఆక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి టివిఆర్ఆర్ ప్రశాంత్ కుమార్, వ్యవసాయ అధికారులు పి.గోవర్ధన్ రెడ్డి, కె.లలిత మరియు బి.సుధాకర్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ నుండి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



# పాఠశాలలకు నోట్ బుక్స్ పంపిణీ

**పర్వతగిరి,/మే26(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆర వ తరగతి నుండి ఇంటర్ వరకు చదివే విద్యార్థుల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నోట్ బుక్స్ ను సోమవారం పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతగిరి మండలంలోని అన్ని ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్లకు మొత్తం 15951 నోట్ బుక్స్ ను ఎమ్మార్సీ సిబ్బంది అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్వతగిరి మండల విద్యాశాఖాదికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చే అందించబడుతున్న ఈ ఉచిత నోట్ బుక్స్ పంపిణీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు కూడా దోహదపడుతుందని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది సీసీఓ గారె జయరాజ్, కాంప్లెక్స్ సీ ఆర్ పి లు ప్రవీణ్, సుధ మండలం లోని ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహాఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

## ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,మే26(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.



# మంత్రులు ఎమ్మెల్యేలు ఫ్లెక్సీలు కి పాలాభిషేకం

## జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహం ఆవరణంలో,ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ -జక్కంపూడి కిషోర్



**తల్లాడ/మే26(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సోమవారం జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూఇందిరమ్మ ఇల్లు పట్టాల అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. బిల్లుపాడు గ్రామానికి అర్హులైన పేదలకు ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికిమంత్రులకు ఎమ్మెల్యేలకు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ , దీవె ల కృష్ణయ్య,, సామినేని రామ్ అప్పారావు ,జక్కంపూడి రమేష్, బేగ్ నాగుల మేరా ,బిల్లుపాడు కాంగ్రెస్ గ్రామ ప్రజలునాయకులకు తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ బాలాజీని సాల్వతో సత్కరించిన మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసరావు



**తల్లాడ/మే26(జర్నలిస్ట్ వార్త):**
కానిస్టేబుల్ బాలాజీని సోమవారం మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసరావు సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతల్లాడ పోలీస్ స్టేషన్ నుండి ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళ్తున్న బాలాజీ కానిస్టేబుల్ ఎంతో హార్డ్ వర్కర్ ఎన్నో సందర్భాలలో , పోలీస్ శాఖ ఉన్నత అధికారులు చేతులు మీదుగా రివార్డు తీసుకోవడం, ఇలాంటి వ్యక్తులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ,వంశీ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కలలో కూడా అనుకోలేదు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని..

## సిఎం ని తీసుకొని మీరు రావాలి మా గృహ ప్రవేశానికి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ముఖాముఖి..



**(హైదరాబాద్):మే26(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 -15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం.పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.స్లాబ్ వేసుకున్నాం.నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి సార్ను తీసుకొని మీరు రావాలి మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం..రేవంత్ రెడ్డి సార్ మీరందరరూ తినే సన్నబియ్యం మాకు కూడా ఇస్తుండు.ఆ బియ్యంతో భోజనం పెడతాం.” “ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మనోగతం”సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్దిదారులతో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

### ఇందిరమ్మ లబ్దిదారులతో మాట్లాడిన సందర్బంలో లబ్దిదారుల వ్యక్తం చేసిన మనోగతం..

**ఖమ్మం జిల్లా- ఉమ**

ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.చాలా సంతోషంగా ఉంది. బేస్మెంట్,గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు.స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.

**లక్ష్మి- కొడంగల్ బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం**

ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి ఇల్లిచ్చిండు.మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్కు రూ.2లక్షలు వచ్చినయ్.రేవంత్రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి సార్. యాటను కోస్తా,సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్

**సుభావతి-నిర్మల్ జిల్లా**

కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు.ఆడపిల్లను లా చదివిస్తున్నా.మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. ఆ రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.

### లబ్దిదారులే నిర్మాణకర్తలు

**ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు**

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్మెంట్,895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం

## విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలి




**రాయపర్తి/మే26(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని జిల్లా పరిషత్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ వి బి శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్ టీచర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోఉపాధ్యాయులు సతీష్,ఉపాధ్యాయులు రోజారాణి,ఉప్పలయ్య,నర్సింహులు, యోగశ్రీ,ఉమాదేవి, శోభా,వివేక్,లక్ష్మీ,స్వాతి, నరేష్,శ్రీదేవి,సహిస్తబేగం, రాధ, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో

## ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్





**ఖమ్మం/మే26(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. తల్లంపాడు చెందిన శ్రీనివాస్ నుంచి 2 ఎకరాల భూమి స్టాంప్ వెండర్ గిఫ్ట్ డిడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ రూ. 50,000 వేలు డిమాండ్ చేసింది శ్రీనివాస్ రూ. 30,000 లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆమెను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. గిఫ్ట్ కి కూడా లంచం అడగడం బాధాకరం.తల్లిదండ్రులు కుమారుడికి ఇచ్చే గిఫ్ట్ లోను సబ్ రిజిస్టర్ లంచం అడగడం ఇబ్బందికర ఘటన అని ఏసీబీ డీఎస్పీ రమేష్ అన్నారు. తన కొడుకు పేరు మీద కొంత భూమిని గిఫ్ట్ డిడ్ కోసం తండ్రి శ్రీనివాస్ సబ్ రిజిస్టర్ అరుణ సంప్రదించగా ఆమె లంచం డిమాండ్ చేయడంతో తమను ఆశ్రయించాడన్నారు. దీంతో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమను సంప్రదించాలని సూచించారు.

## నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-ఏడిఏ పిటిఎల్ విజయభాస్కర్**



**రాయపర్తి/మే 26(జర్నలిస్ట్ వార్త):**నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ పిటిఎల్ విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు మండలం లోని కొండూరు, మైలారం,కాట్రపల్లి గ్రామాలని సీడ్ ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి నాణ్యత లేని, కల్తీ విత్తనాలు అమ్మినచో సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టిలైజర్స్ యజమానులు వారి లైసెన్సులను క్రమబద్ధీకరించుకోవాలి అన్నారు.విత్తనాల గడువు తేదీ ఐపోయిన వాటిని అమ్మకూడదని, విత్తన స్టాక్ బోర్డులను, ధరల పట్టికను,విత్తనం కొన్న రైతుల వివరాలు సంబంధించిన రిజిస్టర్లు అన్నీ మండల వ్యవసాయ అధికారి ద్వారా సంతకం చేయించుకోవాలని తెలిపారు. రైతులకు అధిక దిగుబడినిచ్చే మేలైన రకాల విత్తనాలను విక్రయించాలని కోరారు.సెల్ పాయింట్, స్టోరేజ్ పాయింట్ వివరాలన్నీ తప్పనిసరిగా షాప్ ముందు ఉంచాలనీ అన్నారు.ప్రభుత్వ నిషేధిత బిటి 3 విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు.రైతులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఎన్నుకోవాలని అన్నారు.లుసు విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేయరాదని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు.అనంతరం కొండూరు లోని శ్రీ రాజా రాజేశ్వర ఏజెన్సీస్ దుకాణం లో బిల్ బుక్ ,స్టాక్ రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చేయకపోవడం వల్లన వారి దగ్గర ఉన్న 350 పత్తి విత్తనాల ప్యాకెట్లును,(ధర రూ. 3,15,000/ ) విక్రయాన్ని తాత్కాలికంగా రద్దు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ పిటీఎల్ రంజిత్, ఏ ఓ వీరభద్ర%శీ%, ఏ ఈ ఓ లు సాయి, క్రాంతి,మనస్విని తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం అమలు చేయండి

**- బీజేపీ జిల్లా కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు.**

**కల్లూరు/మే26జర్నలిస్ట్ వార్త):** అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం అమలు చేయ్యాలని బీజేపీ జిల్లా కన్వీనర్ నంబూరి అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం వంటివి పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు కి ప్రభుత్వం ఉద్యోగాలు ఉన్న వారికీ ఇస్తున్నారని, నిజమైన అనర్హులకు మాత్రమే అందని ద్రాక్ష లాగే ఉన్నదని. ప్రభుత్వం ప్రకటించిన అర్హత ప్రమాణాలు కనీసం పాటించ లేదు అని అర్హులకు మొండి చేయి చూపుతున్నారని, ఏద్దేవాచేశారు.

నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 3500 ఇందిరమ్మ ఇండ్లను నిజమైన అర్హులకు మాత్రమే అందజేయాలని కల్లూరు లోని ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారిని కలుసుకొని వినతిపత్రం అందిచడం జరిగిందన్నారు. వికలాంగులు,వితంతువులు ఎంత మంది కి ప్రాధాన్యత ఇచ్చారు.అర్హులకు కాకుండా అనర్హులకు అందించిన ఎడల లబ్ది చేకూరని అర్హులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు



చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లు జొన్నలగడ్డ నరేష్ కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ,సాలి శివకృష్ణ, చల్లా నాగులు, బొర్రా నరసింహారావు, పర్సా రాంబాబు, చాలా అప్పారావు, పానుగంటి కృష్ణయ్య, మండవ వెంకట రామిరెడ్డి,రంగు రవి, పెరిక కిరణ్,కురివెళ్ల కృష్ణమాచారి, వంగల శ్రీను, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, పోటు వీరభద్రం, తుమ్మలపూడి పుల్లారావు, కోటా సుధాకర్,పసుపులేటి



సుబ్బారావు, ఆనంగి నరసింహారావు ,రాయల రమేష్ జర్పుల నాగులు, మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండ సిఎం రిలీఫ్ ఫండ్



**నర్సంపేట/మే26(జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి ఫండ్ పేదలకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరైన రూ 60 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 15 వ వార్డు కు చెందిన ఓర్సు సౌమ్యకు మంజూరు కాగా సోమవారం ఓబిసి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బాగా లేక వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం డబ్బులు అందించి ఆర్థికంగా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్సు శ్రీనివాస్,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై బంగారం బాధితుల ఆందోళన

**-భారీగా నిలిచిన వాహనాలు.**

**రాయపర్తి/మే26(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు కు బంగారం చోరీ బాధితులు బ్యాంకుకు తాళం వేసి, వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం ధర్నాకు దిగారు. గత సంవత్సరం నవంబర్ 19 న ఎస్బిఐ బ్యాంకులో దొంగలు పడ్డారు.ఈ దొంగతనం ఘటనలో సుమారు 19 కేజీల బంగారం చోరికి గురైన విషయం తెలిసిందే.బ్యాంకులో చోరీ జరిగి 7 నెలలు కావస్తున్న ఇంతవరకు ఖాతాదారులకి ఒక పైసా కూడా చెల్లించలేదని బాధితులు ఆందోళనకు దిగారు. తాము కుదవపెట్టిన బంగారంలో తులానికి 2 గ్రాముల తరుగు తీసి పరిహారం తులం ధర 90000 మాత్రమే చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు చెపుతున్నారని ప్రస్తుతం మార్కెట్లో తులం బంగారం ధర లక్ష రూపాయలు ఉంది అని దీనివల్ల తులానికి 20,000 ఇరవై వేలు నష్టపోతున్నామని బాధితులు ఆవేదన చెందుతున్నారు. 7 నెలలుగా బ్యాంకు చుట్టూ తిప్పించుకుంటున్నారని కాళ్లు అరిగేలా తిరుగుతున్న అధికారులు కనికరిస్తాలేరని బాధితులు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు.ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో పెట్టుబడి కోసం కనీసం చేతిలో డబ్బులు లేకుండా పోయాయని బ్యాంక్ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా గాని పట్టించుకోవడంలేదని పూటకో మాట చెప్పి రోజులు గడుపుతూ సాగదిస్తున్నారని అన్నారు. మా బంగారాన్ని మాకు ఇవ్వండి లేదా ప్రస్తుతం మార్కెట్లో ఉన్న బంగారం ధర ను చెల్లించి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను సముదాయించి ధర్నాను విరమింప చేశారు.




## యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

**-డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్,**

**తల్లాడ/మే26(జర్నలిస్ట్ వార్త):**
ప్రజాతంత్ర యువజన సమైక్య ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయ్యాలని జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్లై పారుతున్న డ్రగ్స్ గంజాయి మద్యం గుట్కా ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ , మాదకద్రవ్యాలను నిషేదించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలిపారు.



ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అర్హులైన యువత యువకులు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. ఈనెల ఒకటి వ తేదీన తల్లాడ మండలంలోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని తల్లాడ మండలంలో ఉన్న యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కడియం శ్రీహరి, కావ్య బీజేపీలోకి వెళ్లడం ఖాయం

**: తాటికొండ రాజయ్య**

స్టేషన్ ఘన్‌పూర్ **మే26(జర్నలిస్ట్ వార్త):**
కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరడం ఖాయమని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సంచలన ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి పదవి దక్కుతుందనే ఆశతోనే శ్రీహరి ఈ నిర్ణయం తీసుకుంటారని ఆయన జోస్యం చెప్పారు. లింగాల గణపురంలో సోమవారం ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో రాజయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, "పదవి వస్తుందంటే చాలు, వెన్నుపోటు పొడిచే అలవాటు కడియం శ్రీహరికి ఉంది. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో ఆయన, తన కుమార్తె కావ్యతో కలిసి కాంగ్రెస్‌ను మోసం చేసి బీజేపీ తీర్థం పుచ్చుకోవడం ఖాయం" అని



తీవ్రస్థాయిలో విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టడం లేదని, కేంద్రం తనను చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తుంటే, మరోవైపు కడియం శ్రీహరి మాత్రం నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు.

"రాజకీయంగా భవిష్యత్తునిచ్చిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు పంచన చేరారు. ఆ సమయంలో ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించిన వారిలో కడియం కూడా ఒకరు" అని ఆరోపించారు. ఆ తర్వాత, మంత్రి పదవులు ఇచ్చిన చంద్రబాబుకు కూడా ద్రోహం చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారని ఆయన పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఆయనకు ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఉప ముఖ్యమంత్రిగా అవకాశాలు కల్పించారని, ఆయన కుమార్తె కావ్యకు ఎంపీ టికెట్ కూడా ఇచ్చారని రాజయ్య గుర్తుచేశారు. "అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి రూ. 200 కోట్లకు అమ్ముడుపోయి కేసీఆర్‌కు కడియం ద్రోహం చేశారు" అని రాజయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మార్చడం, నమ్మినవారిని మోసం చేయడం కడియం శ్రీహరికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన దుయ్యబట్టారు.

## సింగరేణి ఎన్టీఆర్ కెనాల్ నిర్వాసితులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్





**సత్తుపల్లి/మే26(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం – సింగరేణి ఎన్టీఆర్ కెనాల్ లో భూములు కోల్పోయిన సుమారు 25 మంది సత్తుపల్లి మండలం రేజర్ల, కొత్తూరు గ్రామ రైతులకు రూ. 25 లక్షలు రూపాయలు విలువ గల చెక్కులు ను సోమవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందించారు. భూములు కోల్పోయిన రైతులు 7 సంవత్సరాలు గా గత ప్రభుత్వం చుట్టూ, అధికారులు చుట్టూ తిరిగిన వాళ్ళ ను పట్టించుకున్న నాధుడు లేడని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతుల కష్టాలు తెలుసుకొని పెండింగ్ లో వున్న రైతుల చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కొత్తూరు, రేజర్ల రైతులకు అందించదవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి భీమిశెట్టి,నరేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు..

# హైదరాబాద్‌లో జియోస్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ రీజనల్ రోడ్‌షో..




(హైదరాబాద్)మే26(జర్నలిస్ట్ వార్త):: హైదరాబాద్‌లో జియోస్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ తమ తొలి దశ రీజనల్ రోడ్‌షోను ఘనంగా నిర్వహించింది. ప్రాంతీయ కంటెంట్ ప్రభావాన్ని వివరిస్తూ, బ్రాండ్లకు టీవీ,డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రాచుర్యం పెంచే దిశగా నెట్‌వర్క్ కల్పిస్తున్న అవకాశాలను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.స్టార్ మా జియోహాట్‌స్టార్ వంటి ప్లాట్‌ఫామ్స్‌కి తెలుగు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణను హైలైట్ చేస్తూ,జియోస్టార్ హెడ్ అజిత్ వర్గీస్ మాట్లాడుతూ,"స్థానిక సంస్కృతులపై దృష్టితో ఆకట్టుకునే స్టోరీలు రూపొందిస్తున్నాం" అన్నారు.శ్రీముఖి, అవినాష్,ప్రభాకర్, ఆమని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలుగు మార్కెట్లో 90 శాతం మంది ప్రేక్షకులను చేరుకుంటున్న జియోస్టార్ పథకాలు, ప్రైమ్ టైమ్ కంటెంట్, రాబోయే'కుక్ విత్ జాతిరత్నాలు'వంటి షోలు దక్షిణాది టీవీ మార్కెట్‌లో దృష్టినిపెట్టిస్తున్నాయి. గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో కూడా వైవిధ్యాత్మక కంటెంట్ ద్వారా బ్రాండ్లకు వినూత్న అవకాశాలు అందిస్తున్నామని సంస్థ తెలిపింది.

# తొలకరి పులకరింపు



(హైదరాబాద్)మే26(జర్నలిస్ట్ వార్త):: వేసవికాలంలో రోహిణి కార్తకు ముందుగానే అనంతగిరి మండలంలో తొలకరి చినుకులు కురుస్తున్నాయి ఖరీఫ్ పంటల సాగుకు అనుకూల వాతావరణం నెలకొన్నది బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలం అంతట వర్షం కురిసింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు రాష్ట్రం వైపు విస్తరిస్తున్నాయని వాతావరణం శాఖ అధికారులు చెబుతున్నారు. చాలా ఏళ్ల తర్వాత ఖరీఫ్ పంటల సాగుకు ముందుగా అనుకూలం పరిస్థితులు నెలకొంటున్నాయి. రైతులు విత్తనాల కోసం మండలంలో పరువులు తీస్తున్నారు.

# తెలుగు వర్సటీ కోర్సులకు అడ్మిషన్లు

## నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ

(హైదరాబాద్):మే26(జర్నలిస్ట్ వార్త): సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా




(హైదరాబాద్)మే26(జర్నలిస్ట్ వార్త): విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో ఎన్‌పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో నరేష్ సతీమణికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యమైందన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యమైందని అన్నారు.ప్రమాద బీమా, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుందని చెప్పారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుందని చెప్పారు . విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జమిలీ సాధ్యమే

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్ సదస్సులో పవన్

చెన్నై మే26(జర్నలిస్ట్ వార్త):
తమిళనాడులో త్వరలో జరిగే ఎన్నికలలో బిజెపి కూటమి విజయం సాధించడం తథ్యమని అన్నారు ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ . తమిళనాడు ఎన్నికల్లో అవసరమైతే ప్రచారం చేస్తానని అంటూ ఎన్డీయే కూటమి గెలుపు కోసం పని చేయడానికి తాను ఎన్నడూ సిద్ధమేనని తేల్చి చెప్పారు..
చెన్నైలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన వన్ నేషన్ %-% వన్ ఎలక్షన్ వర్క్ షాపులో జనసేన సేనాని పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జాతీయ కన్వీనర్ అనిల్ ఆంథోనీ, బీజేపీ తమిళనాడు నేతలు అర్జున మూర్తి, చక్రవర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, జమిలిపై



స్టాలిన్ తననిర్ణయాన్ని పునరాలోచించాలని కోరారు..తరచూ ఎన్నికల వల్ల కేంద్రంపై భారం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.. సినిమాలువేరు,రాజకీయాలు వేరు అని అంటూ కొత్త పార్టీ పెట్టిన హీరో విజయ్‌కు శుభాకాంక్షతెలిపారు.. ఇక ఈవీఎంలపై వైసీపీకి ఓ విధానం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.. 2019లో వైసీపీ గెలిచింది కూడా ఈవీఎంలతోనే అని గుర్తు చేశారు. సనాతన ధర్మంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని




ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశమే సనాతన ధర్మ భూమి అని అంటూ మన దేశంలో రామాలయం లేని ఊరు లేదని చెప్పారు.

# దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట

**: సీఎం చంద్రబాబు**

**%2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి దేశ లక్ష్యమన్న చంద్రబాబు**

**దేశీయంగా సౌర పరికరాల తయారీ సామర్థ్యం పెంపుపై కేంద్రం దృష్టి**

**సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వ సమగ్ర విధానం**

**రాష్ట్రంలో లక్షల ఉద్యోగాల కల్పన**

**మే26(జర్నలిస్ట్ వార్త):**
సౌర విద్యుత్ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, భారత్ సౌర తయారీ కేంద్రంగా రాష్ట్రం ఎదుగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దేశం నిర్దేశించుకున్న హరిత లక్ష్యాలను చేరుకోవడంలో



భాగంగా, స్థానికంగానే సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.
2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనేది మన దేశపు సమున్నత లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల పరికరాలను దేశీయంగానే తయారుచేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సౌర విద్యుత్ పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించి అమలుచేస్తోందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని, దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు భారతదేశ సౌర విద్యుత్ తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మరింత మంది తయారీదారులను ఆకర్షించడం ద్వారా, భారతదేశ హరిత ఇంధన పరివర్తన ప్రక్రియలో మన రాష్ట్రం చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, ఈ పరిశ్రమల ద్వారా మన రాష్ట్ర ప్రజలకు లక్షలాదిగా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కవిత కొత్త పార్టీ ?

## -తండ్రి కేసీఆర్‌తో తేల్చుకోవాలనుకుంటున్న ఎమ్మెల్సీ కవిత.

**-ఆయన పిలుపు కోసం ఎదురుచూపు.. లేఖ లీకేజీపై ఆగ్రహంగా కేసీఆర్ తనయ.**

**-లీకువీరులెవరో తేలే వరకు పార్టీకి దూరం.. పార్టీ పెడితే తెలంగాణ జాగృతే.?**

**-రోజంతా ఇంటికే పరిమితం. భర్త తరఫు కుటుంబం, సన్నిహితులతో మంతనాలు.**

(హైదరాబాద్):మే26(జర్నలిస్ట్ వార్త):
భారత రాష్ట్ర సమితిలో తగిన ప్రాధాన్యం దక్కకుంటే తన దారి తాను చూసుకోవాలనే యోచనలో కేసీఆర్ తనయ కవిత ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై అధిష్ఠానం స్పందన కోసం ఆమె ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ నుంచి పిలుపు వస్తే అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించాలనుకుంటున్నారు. ప్రధానంగా రెండు అంశాలపై ఆమె పట్టుబడుతున్నట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. పార్టీలో తిరిగి తనకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు. అలాగే, కేసీఆర్ చుట్టూ ఉన్న కోటరీ, తాను ప్రస్తావించిన దయ్యాల సంగతి కూడా తేల్చాల్సిందేనని గట్టిగా పట్టుబడుతున్నారు. పార్టీ అధినేత సానుకూలంగా స్పందించకుంటే కఠినమైన నిర్ణయం తీసుకునే యోచనలో కవిత ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అవసరమైతే బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లేందుకు కూడా ఆమె సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కవిత కొత్త పార్టీ దిశగా అడుగులు వేసే అవకాశం లేకపోలేదని అంటున్నాయి. రెండు వారాల కిందటే కవిత కీలక నిర్ణయం తీసుకుంటుందని భావించారు. ఎందుకో కార్యరూపం దాల్చలేదు. తాను రాసిన లేఖపై కేసీఆర్ స్పందిస్తారని, తాను ప్రస్తావించిన అంశాలపై చర్చిస్తారని ఆమె భావించారని, కానీ అవేమీ జరగలేదని, మరికొంత సమయం కవిత ఎదురు చూశారని, ఈ లోగా ఆమె రాసిన లేఖ బయట పడిందని తెలిపాయి.
తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లాల్సివస్తే కొత్త పార్టీ పెట్టడం ఖాయమని కవిత సన్నిహితవర్గాలు వెల్లడించాయి. ఒకటి రెండు పేర్లు చర్చకు వచ్చినట్లు సమాచారం. తన మానస పుత్రిక తెలంగాణ జాగృతి సంస్థ పేరునే పార్టీ పేరుగా ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి(టీబీఆర్ఎస్) పేరును కూడా ఆమెతో సన్నిహితంగా ఉండే కొందరు బీసీ నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తన లేఖ లీకేజీపై కవిత తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. తాను చెబుతున్న



దయ్యాలే వాటిని కావాలని బయటకు విడుదల చేసి ఉండాలని ఆమె భావిస్తున్నారు. ముందు లేఖ ఎలా లీకైందన్న విషయం బయటకు రావాల్సిందేనని కవిత పట్టుబడుతున్నట్లు తెలిసింది. గతంలోనూ అనేక చేదు అనుభవాలను కవిత ఎదుర్కొన్నారని సన్నిహిత వర్గాలు అంటున్నాయి. గతంలో కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడేందుకు కవిత పలుమార్లు ప్రయత్నించినా తన తండ్రికి ఫోన్ కూడా ఇవ్వకుండా చేశారని, ఇటువంటి పరిస్థితులు ఆమెకు మింగుడు పడకుండా చేశాయని సమాచారం. తన లేఖ లీకేజీ వీరులెవరో తెలిసేదాకా పార్టీ కార్యాలయానికి కానీ, కేసీఆర్ వద్దకు కానీ వెళ్లకూడదని మరో ఆలోచన కూడా కవితకు ఉన్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. తాను రాసిన లేఖనే లీకు చేస్తారా అన్న ఆగ్రహావేశాలతో ఆమె ఉన్నట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా లీకు వీరులపై పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోవాల్సిందేనని ఆమె డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం ఎర్రవల్లిలో కేసీఆర్ ఫాంహౌజ్‌లో ఉన్న ఇద్దరు ముగ్గురితో కవిత ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. లేఖలో కవిత పేర్కొన్న అంశాల్లో తప్పేముందన్న నేతలు లేకపోలేదు. కవిత లేఖ విషయంలో ఎవ్వరూ నోరెత్తవద్దన్న అధిష్ఠానం ఆదేశాల మేరకు అంతా గప్‌చుపగా ఉన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు ఎంతో విలువైనవని మాత్రం అంటున్నారు. కేసీఆర్ కోటరీ విషయంలో కవిత ప్రస్తావించిన అంశాలపై బహిరంగంగా మీడియాతో మాట్లాడే ధైర్యం ఏ ఒక్కరూ చేయలేక పోతున్నారు. శనివారం నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎంపీపీ కవిత లేఖలో ప్రస్తావించిన అంశాలు సరైనవేననీ, దానిపై అధిష్ఠానం సీరియెసగా చర్చించాల్సిందేనని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎసలో కవిత అంశంపై ఒక్క కేటీఆర్ తప్ప మిగిలిన వాళ్లు అంతా మౌనముద్ర దాల్చారు. కేటీఆర్ కూడా కేసీఆర్ ఆదేశాల మేరకే కవిత అంశంపై స్పందించారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ అంతర్గత విషయాలను అంతర్గతంగానే మాట్లాడాలని చెప్పడం ద్వారా కవిత వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. ఒక రకంగా కవిత బహిరంగంగా అలా మాట్లాడటం సరికాదన్న ధోరణితో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు కేటీఆర్ వ్యాఖ్యల ద్వారా తేటతెల్లమైందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.
శనివారమంతా ఇంటికే పరిమితం,శుక్రవారం రాత్రి విదేశాల నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత శనివారమంతా ఇంటికే పరిమితమయ్యారు. బయటకు రాలేదు. ప్రయాణ బడలిక కారణంగా కొంత సేపు కవిత విశ్రాంతి తీసుకున్నారని సన్నిహితులు వెల్లడించారు. ఎవర్నీ కలిసేందుకు కవిత ఇష్టపడలేదని తెలిపారు. ఆమె ఎవరికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని జాగృతి వర్గాలు వెల్లడించాయి. తన భర్త అనిల్ తరపున బంధువులే పెద్ద సంఖ్యలో వచ్చినట్లు తెలుస్తోంది. వారితో కొంతసేపు మంతనాలు జరిపినట్లు సమాచారం.

# చురుకుగా కదులుతున్న నైరుతి

## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్



**(హైదరాబాద్)మే26(జర్నలిస్ట్ వార్త):** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొన్నది. ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నట్టు వివరించింది. దీంతో రెండ్రోజులపాటు– రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు–, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతం లో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు–, సముద్ర తీరం వెంబడి గంటకు 40–50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.

# కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

## చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు



కాళేశ్వరం**మే26(జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు– చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు–న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు– చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు– చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

## పాకిస్థాన్ కోరితే కాల్పుల విరమణకు అంగీకరించారు...

# కానీ మేం కోరితే...! : మావోయిస్టుల లేఖ

**మే26(జర్నలిస్ట్ వార్త):**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని నారాయణ్‌పూర్ సమీపంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో తమకు చెందిన 28 మంది సభ్యులు మరణించారని మావోయిస్టు వర్గాలు ప్రకటించాయి. మరణించిన వారిలో కీలక నేత బసవరాజు అలియాస్ కేశవరావు కూడా ఉన్నట్లు తెలిపింది. ఈ ఘటనకు సంబంధించి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప పేరుతో మావోయిస్టులు ఒక లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో, ఎన్‌కౌంటర్‌లో ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఒకరు ఎక్కువగా మరణించారని పేర్కొన్నారు. భద్రతా బలగాలతో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు ప్రభుత్వం వెల్లడించిందని, అయితే మరో మృతదేహాన్ని తాము స్వాధీనం చేసుకున్నామని మావోయిస్టులు తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 28కి చేరిందని వారు వివరించారు. అదే సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై మావోయిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాకిస్థాన్ కోరితే కాల్పుల విరమణకు అంగీకరించే కేంద్రం, తాము చర్చల కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. తమ శాంతి ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని లేఖలో విమర్శించారు.

# జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

## పాక్ గూఢచర్యం ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి అరెస్ట్

**(హైదరాబాద్):మే26(జర్నలిస్ట్ వార్త):**



పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలపై అరెస్టయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ హర్యానాలోని హిసార్ స్థానిక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత గురువారం ఆమె పోలీస్ కస్టడీ ముగియడంతో అధికారులు ఆమెను సోమవారం కోర్టు ముందు హాజరుపరిచారు. వివరాల్లోకి వెళితే, జ్యోతి మల్హోత్రాను మొదట ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఆ గడువు ముగిసిన అనంతరం, విచారణాధికారులు చేసిన అభ్యర్థన మేరకు కోర్టు మరో నాలుగు రోజులు పోలీస్ కస్టడీని పొడిగించింది. ఈ పొడిగించిన రిమాండ్ కూడా గత గురువారంతో పూర్తి కావడంతో, ఆమెను కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. పాకిస్థాన్ కోసం గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఇప్పటివరకు పది మందికి పైగా అరెస్టయ్యారు.

# సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

**త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం**

**పరిశ్రమ అభివృద్ధి కోసం అనేక చర్యలు**

**చిన్న థియేటర్లను రక్షించుకోవాల్సి ఉంది**

**పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి సిద్ధం**

**మీడియా సమావేశంలోమంత్రి కందుల దుర్గేశ్**



రాజమహేంద్రవరం**మే26(జర్నలిస్ట్ వార్త):**
అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుంటాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైంది. త్వరలో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన కొత్త పాలసీ తీసుకురాబోతున్నాం. సినిమా ఇండస్ట్రీ వారితో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సినిమా పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తోంది. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా మీ సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతుకంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కాబట్టి, సమస్య సమసిపోయినట్టేనని అననారు. త్వరలో సమగ్ర విధానం తీసుకుని వస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రోజుల్లోనే ఆయనకున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీశాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హోంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం. అయితే, పెంచిన రేట్లపై కొందరు కోర్టులో పిల్ దాఖలు చేస్తున్నారు. దీంతో ప్రతి సినిమాకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేక సంబంధిత శాఖకు చెందిన అధికారులు కోర్టుకు వెళ్లి సమాధానం చెప్పాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేట్ల పెంపును ఆమోదించడానికి ఇబ్బంది పడుతున్నా.. సినిమా పరిశ్రమకు సహకరించాలనే ఉద్దేశంతో ఏడాది కాలంగా అనుమతులు ఇస్తున్నాం. అయితే, కొంతమంది 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం, బయట వారు ఎవరూ రావొద్దు' అంటున్నారు. అది అహంకార పూరితంగా అనిపిస్తోంది. ఎవరి ప్రోద్బలంతో ఇలా అంటున్నారో తెలియదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అగ్ర హీరోలందరినీ పిలిచి ఏ విధంగా అవమానించిందో అందరం చూశాం. అప్పుడు మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు– మాట్లాడుతున్నారు. 'సినిమా అనేది వ్యాపారమని, దానికి సంబంధించిన నిర్ణయాలు వాళ్లే తీసుకుంటారు' అని అంటున్నారు. అప్పుడు మీరు చేసిన నిర్వాకాలు ఏంటో అందరికీ తెలుసు. సినిమాకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ సహకారం ఏదో ఒక స్థాయిలో కచ్చితంగా ఉంటుంది. ఆ మాజీ మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే.. అసలు మానవత్వం ఉందా?అనిపిస్తోంది. ఒక పోరాట యోధుడి కథతో రూపొందిన చిత్రం 'ఫ్లాప్ మూవీ' అంటున్నారు. సినిమా విడుదల కాకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారంటే.. ఆయన ఎంతమంది కుటుంబాలతో ఆడుకున్నాడో అర్థమవుతోంది. బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి? ఎదుటి వ్యక్తి చనిపోవాలని కోరుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నావా? అసలు నీకు మానవత్వం ఉందా? ఇలాంటి వారే 'జంతు సమాన.. మూర్ఖత్వానికి నమూనా..' అని జంధ్యాలగారు ఎప్పుడో చెప్పారు. ప్రజలందరూ మీ చర్యలను గమనిస్తున్నారని మంత్రి అన్నారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

**భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు**

**పసుపుమయంగా మారిన కడప నగరం**

**తరలివచ్చిన మంత్రులు...నాయకులు**

**సభా ప్రాంగణంలో పారపట్టిన మంత్రి నిమ్మల**

**సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత**

**మూడ్రోజుల పండగ కోసం చంద్రబాబు రాక**




కడప **మే26(జర్నలిస్ట్ వార్త):**
మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు. వాతావరణం కూడా చల్లబడడం కలసివచ్చే అంశం. మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడింది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరుగనుంది. మహానాడు సమీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు, ప్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సమీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే
టీడీపీ మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళ్తున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. మంగళవారం కడప మహానాడుకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరుగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు– చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు– చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. అలాగే రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు– పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం తరువాత.. అధ్యక్షుడు ప్రసంగించనున్నారు. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు– చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# డీఆర్‌డీఓ చీఫ్ సమీర్ కామత్ పదవీకాలం మరో ఏడాది పొడిగించిన కేంద్రం

**2026 మే 31 వరకు ఆయన పదవీకాలం పొడిగింపు**

**ఇది ఆయనకు లభించిన రెండో పదవీకాల పొడిగింపు**

**కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదంతో కేంద్రం నిర్ణయం**



**(హైదరాబాద్):మే26(జర్నలిస్ట్ వార్త):**
ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ పొడిగింపు ఉత్తర్వులు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ వి కామత్ పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది. ఈ మేరకు సోమవారం నాడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఆయన 2026 మే 31 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. కామత్ కు డీఆర్‌డీఓ ఛైర్మన్ గా ఇది రెండోసారి పదవీకాల పొడిగింపు కావడం గమనార్హం.
ప్రస్తుత నిబంధనల ప్రకారం కామత్ పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియాల్సి ఉంది. అయితే, ఆయన సేవలను మరో ఏడాది పాటు, అంటే 2025 జూన్ 1 నుంచి 2026 మే 31 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు పొడిగించేందుకు కేబినెట్ నియామకాల కమిటీ (ఏసీసీ) ఆమోదం తెలిపిందని సిబ్బంది మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఫండమెంటల్ రూల్ 56 (డి) కింద ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ నిబంధన ప్రకారం, కొన్ని ప్రత్యేకమైన పదవుల్లో ఉన్నవారి సేవలను అవసరమైనప్పుడు పొడిగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సమీర్ వి కామత్ 2022 ఆగస్టు 25న రక్షణ పరిశోధన అభివృద్ధి విభాగం (డీడీఆర్%డ%డీ) కార్యదర్శిగా, అలాగే డీఆర్‌డీఓ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాది మే 27న ఆయన పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం ఒక ఏడాది పాటు పొడిగించిన విషయం తెలిసిందే. ఆ పొడిగింపు ఈ నెలతో ముగియనుండగా, తాజాగా మరోసారి ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.



# చివరి దశకు ధోనీ కెరీర్

సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ వార్త మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రతి సంవత్సరం మైదానంలోకి తిరిగి దిగడం ఒక సవాలుగా మారిందన్నాడు ధోనీ. అతడి సారథ్యంలో చెన్నై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య %IPL% 2025లో 66వ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ కోసం కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెప్టెన్ ధోని కూడా వచ్చారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ధోని టాస్ సమయంలో పిచ్, వాతావరణం గురించి మాట్లాడిన తర్వాత తన జట్టు గురించి వివరించాడు. సీజన్‌తో ముగిసినట్లేనా అని అడిగిన ప్రశ్నకు ధోనీ బదులిస్తూ.. తన శరీరం ఇంకా సహకరిస్తోందని, కానీ ప్రతి సంవత్సరం తిరిగి రావడానికి ఒక కొత్త సవాలు ఎదురవుతుంది. బాడీ మెయింటెనెన్స్ చాలా అవసరం. కెరీర్ చివరి దశలో ఉన్నానని నాకు తెలుసు. ఈ సమయంలో ఏ ఆటగాడికైనా ఇలాగే ఉంటుంది. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాను, 18 ఏళ్లు ఐపీఎల్ ఆడాను. అయతే శరీరం సహకరించేందుకు తన ఫిట్ నెస్ గురించి చూసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ సీజన్‌లో మొదట రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గాయంతో ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగడంతో ధోనీ చేతికి సీఎస్కే పగ్గాలు వచ్చాయి. వచ్చే సీజన్‌లో రుతురాజ్ మళ్ళీ కెప్టెన్‌గా కనిపించవచ్చు. ధోనీ వచ్చే సీజన్ ఆడినా కెప్టెన్ గా మాత్రం అతడు ఉండడు. రుతురాజ్ లేక మరో ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అందుకే సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ చివరి మ్యాచ్ ఆడేశాడని భావించవచ్చు.ఎంఎస్ ధోని వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడతాడా లేదా అనే దాని గురించి ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. తన శరీరం సహకరిస్తే వచ్చే సీజన్లో మళ్లీ మైదానంలో కనిపిస్తా అని ఇటీవల చెప్పాడు. మరో సీజన్ అంటే 8 నెలలు టైం ఉంటుందని, అప్పటికీ శరీరం సహకరిస్తే సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు తన పరిస్థితి తెలియజేస్తానని

# కోహ్లీ, రోహిత్ ల అరుదైన లిస్టులో అభిషేక్ శర్మ




సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో గౌరవనీయమైన మైలురాయిని చేరుకున్నారు. మే 25న అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆయన ఐపీఎల్‌లో తన 100వ సిక్సర్‌ను బాది, లీగ్ చరిత్రలో ఈ ఘనతను సాధించిన అరుదైన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న %బా=ఎ% జట్టు, ట్రావిస్ హెడ్ తో కలిసి అభిషేక్ శర్మ 92 పరుగుల అద్భుతమైన తొలి వికెట్ భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో, జట్టు మంచి ఆరంభాన్ని పొందింది. అభిషేక్ 16 బంతుల్లో 32 పరుగులు చేయగా, ఇందులో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ సిక్సర్లలు రెండు సునీల్ నరైన్ బౌలింగ్‌పై వచ్చింది, ఇవి అతనికి వ్యక్తిగతంగా 100వ సిక్సర్లగా నిలిచాయి.75వ ఐపీఎల్ ఇన్నింగ్స్‌లోనే ఈ మైలురాయిని అధిగమించిన అభిషేక్, ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో 100 సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో 41వ ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజులు ఉన్నారు. అంతేకాకుండా, అభిషేక్ ఆ జాబితాలో చోటు సంపాదించడం యువ ఆటగాళ్లకు స్ఫూర్తిదాయకం. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడు క్రిస్ గేల్ కాగా, అతని పేరిట మొత్తం 357 సిక్సర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ 297 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నారు, త్వరలోనే 300 సిక్సర్ల మైలురాయిని అధిగమించే అవకాశం ఉంది.ఇలాంటి ఘనతలు అభిషేక్ శర్మ క్రికెట్‌లో చేస్తున్న అభివృద్ధిని సూచిస్తాయి. వయసులో చిన్నవాడైనప్పటికీ, అతని ఆటతీరులో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, దూకుడు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఓపెనర్‌గా నిలదొక్కుకున్న అభిషేక్, వరుసగా చక్కటి ప్రదర్శనలతో జట్టును విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మైదానంలో అతని బ్యాటింగ్ దూకుడు మాత్రమే కాదు, సాధించిన రికార్డులు కూడా తను భారత క్రికెట్ భవిష్యత్తు కోసం ఎంత ఖచ్చితమైన ఆటగాడో నిరూపిస్తున్నాయి.ఐపీఎల్ 2025 సీజన్‌ను హై తో ముగించిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆదివారం ఢిల్లీలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఫిరోజ్ షా కోట్లా మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, హెన్రిచ్ క్లాసెన్ విజృంభించడంతో 110 పరుగుల భారీ తేడాతో గెలిచింది. క్లాసెన్ కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించి, తన సునాయాసమైన శైలిలో 105 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతనికి తోడుగా ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా అద్భుతంగా ఆడి 40 బంతుల్లో 76 పరుగులు చేసి 'ఆరెంజ్ ఆర్మీ'కి శక్తివంతమైన ఆరంభాన్ని ఇచ్చాడు.ఈ జోడి ప్రదర్శనతో 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది. ఇది మొదటి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై చేసిన 286 పరుగుల తర్వాత రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం, ట్రావిస్ హెడ్ స్థిరత గెలుపుకు మూలస్థంభాలుగా నిలిచాయి.

# 2025లో అద్భుతమైన ఫామ్‌లో రోహిత్ శర్మ



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ 150 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 305 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ కంటే ముందు ర్యాన్ రికెల్టన్(361), సూర్యకుమార్ యాదవ్(583) మాత్రమే ఉన్నారు.పంజాబ్ కింగ్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ శర్మ రెండు భారీ రికార్డులపై కన్నేశాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో 67 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 7000 పరుగుల మార్కును చేరుకుంటాడు. రోహిత్ ఆ ఘనతను సాధించిన రెండో బ్యాటర్ అవుతాడు. ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించాడు.

విరాట్ కోహ్లీ ఖాతాలో 8552 పరుగులు ఉండగా.. రోహిత్ శర్మ ఖాతాలో 6933 పరుగులు ఉన్నాయి. విరాట్, రోహిత్ తర్వాత క్యాష్ రీచ్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లుగా శిఖర్ ధావన్(6769), డేవిడ్ వార్నర్(6565), సురేష్ రైనా(5528) ఉన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి చేరువలో ఉన్న రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును సాధించే అవకాశం ఉంది. ఎందుకంటే ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకుంది. ఇది కాకుండా, రోహిత్ శర్మ ఐపీఎల్‌లో 300 సిక్సర్లు కొట్టిన రెండో ఆటగాడిగా నిలిచేందుకు కేవలం 3 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. హిట్‌మ్యాన్ తన ఐపీఎల్ కెరీర్‌లో 297 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది, అతను 357 సిక్సర్లు కొట్టాడు.

# జట్టులోకి తిరిగి రావడం గర్వంగా ఉంది కరుణ్ నాయర్



ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ తన మనసులోని భావాలను బహిర్గతం చేశాడు. 2017లో చివరిసారి టెస్ట్ మ్యాచ్ ఆడిన తర్వాత జట్టులో స్థానం కోల్పోయిన నాయర్, ఇప్పుడు 2024-25 దేశవాళీ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో భారత జట్టులోకి తిరిగి వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో అత్యుత్తమ ఫామ్‌ను చూపించిన నాయర్, రంజీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచ్‌ల్లో నాలుగు శతకాలు సహా 863 పరుగులు, విజయ్ హజారే ట్రోఫీలో ఎనిమిది ఇన్నింగ్స్‌లలో ఐదు శతకాలు సహా 779 పరుగులు చేసి తన అర్హతను నిరూపించాడు. ఈ ప్రదర్శనలే అతని మళ్లీ జాతీయ జట్టులోకి రావడానికి మార్గం సుగమం చేశాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌పై ఆరు వికెట్ల విజయంలో కీలకంగా 27 బంతుల్లో 44 పరుగులు చేసి జట్టును గెలుపు దిశగా నడిపిన నాయర్, మ్యాచ్ అనంతరం తన హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశాడు. "తిరిగి రావడం గర్వంగా ఉంది. చాలా సందేశాలు వచ్చాయి, చాలా ఆనందంగా ఉంది. ఈ పిలుపు కోసం నేను ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాను. గత 12-16 నెలలుగా బాగా బ్యాటింగ్ చేస్తున్నాను. అదే ప్రక్రియను కొనసాగించాను. నేను చేస్తున్న పనులే చేస్తూ కొనసాగాను" అని అతను చెప్పాడు. విదర్భ తరఫున రంజీ ట్రోఫీ గెలుపులో నాయర్ కీలక పాత్ర పోషించాడు. అతని బలమైన ప్రదర్శనకు ఫలితంగా, భారత జట్టులో తిరిగి స్థానం సంపాదించాడు. ఇంతకాలం తన ఫామ్‌ను నిరూపించేందుకు, తిరిగి పిలుపు కోసం ఎదురు చూసిన నాయర్ ఇప్పుడు తన ఆటతీరుతో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అంతేకాదు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే-ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయినా, చివరి మ్యాచ్‌లో గెలిచినందుకు నాయర్ ఆనందం వ్యక్తం చేశాడు. "మేము మంచి టీం, కానీ ఈ సీజన్‌లో మా అత్యుత్తమ ఆట తేలలేదు. అయినా ఈ రాత్రి గెలుపుతో మేము మంచి జట్టు అని నిరూపించుకున్నాం" అని నాయర్ అన్నారు.ఈ మ్యాచ్‌లో యువ ఆటగాడు సమీర్ రిజ్వీ తన తొలి ఐపీఎల్ అర్ధ సెంచరీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నప్పటికీ, మిడిల్ ఓవర్లలో కరుణ్ నాయర్ ఇచ్చిన మద్దతు జట్టుకు ఎంతో కీలకంగా మారింది. "టోర్నమెంట్‌లోకి నేను చాలా పరుగులతో వచ్చాను. ఆత్మవిశ్వాసంతో బంతిని బాగా హిట్ చేస్తున్నాను. కొచ్‌లు నా వద్ద ఎక్కువ సమయం కేటాయించారు, పెద్ద షాట్లు ఆడమని ప్రోత్సహించారు. దాంతో నేను దూకుడుగా షాట్లు ఆడగలగుతున్నాను" అని నాయర్ అన్నాడు.

# క్వాలిఫయర్-1కు పంజాబ్

## అదరగొట్టిన ఆర్య, ఇంగ్లిస్ -7 వికెట్లతో ముంబై చిత్తు

జైపూర్: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన పంజాబ్ కింగ్స్.. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో టాప్-2 బెర్త్‌ను ఖరారుచేసుకొంది. జోష్ ఇంగ్లిస్ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73), ప్రియాన్ష ఆర్య (35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62) అర్ధ శతకాలతో అదరగొట్టడంతో..సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్లతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. తొలుత ముంబై 20 ఓవర్లలో 184/7 స్కోరు చేసింది. సూర్యకుమార్ (39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీ చేయగా.. రికెల్టన్ (27), హార్దిక్ (26), రోహిత్(24) ఫర్వాలేదనిపించారు. అర్ష్‌దీప్, జాన్సెన్, వైశాక్ తలో 2 వికెట్లు తీశారు. ఛేదనలో పంజాబ్ 18.3 ఓవర్లలో 187/3 స్కోరు చేసి గెలిచింది. శ్రేయాస్ (26 నాటౌట్) రాణించాడు. శాంట్నర్‌కు 2 వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఇంగ్లిస్ నిలిచాడు.సునాయాసంగా..: ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (13) స్వల్ప స్కోరుకే వెనుదిరిగినా.. ఆర్య, ఇంగ్లిస్ రెండో వికెట్‌కు 109 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గెలుపు బాటలో నిలిపారు. ముంబై పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పవర్‌ప్లేలో పంజాబ్ 47/1తో నిలిచింది. వీరిద్దరూ 12వ ఓవర్‌లో అర్ధ శతకాలు పూర్తి చేసుకొన్నారు.



అయితే, 15వ ఓవర్‌లో ఆర్యను అవుట్ చేసిన శాంట్నర్.. వీరి భాగస్వామ్యాన్ని విడదీశాడు. చివరి 5 ఓవర్లలో పంజాబ్ విజయానికి 39 పరుగులు కావల్సి ఉండగా.. ఇంగ్లిస్, శ్రేయాస్ అయ్యర్ 28 పరుగుల భాగస్వామ్యంతో వేగంగా ముగించే ప్రయత్నం చేశారు. 15 బంతుల్లో 14 పరుగులు అవసరపడగా.. ఇంగ్లిసను శాంట్నర్ ఎల్బీ చేశాడు. కానీ, రెండు సిక్స్‌లు బాదిన అయ్యర్.. మరో 9 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు.ఆదుకొన్న సూర్య: సూర్యకుమార్ అర్ధ శతకంతో ఆదుకోవడంతో.. ముంబై పోరాడగలిగే స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఓపెనర్లు రికెల్టన్, రోహిత్ శర్మ తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యంతో నిలకడైన ఆరంభాన్నిచ్చారు. ఆరో ఓవర్‌లో రికెల్టన్‌ను జాన్సెన్ క్యాచవుట్ చేశాడు. 9వ ఓవర్‌లో జేమిసన్ బౌలింగ్‌లో సూర్య 6,4,4 బాదినా.. ఆ తర్వాతి ఓవర్‌లో బ్రార్ బౌలింగ్‌లో వధేరా అద్భుత క్యాచ్‌తో రోహిత్ వెనుదిరిగాడు. దీంతో రెండో వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తిలక్ వర్మ (1), విల్ జాక్స్ (17) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ దశలో హార్దిక్ పాండ్యా కొంత ఊపుతెచ్చాడు. డకౌటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకొన్న పాండ్యా.. ఆ తర్వాత స్కోరువేగం పెంచే ప్రయత్నం చేశాడు. కానీ, 17వ ఓవర్‌లో జాన్సెన్ బౌలింగ్‌లో సిక్స్ బాదిన హార్దిక్.. ఆ తర్వాతి బంతికే వెనుదిరిగాడు. చివరి మూడు ఓవర్లలో సూర్య, నమన్(20) ఆరో వికెట్‌కు వేగంగా 31 పరుగులు జోడించడంతో.. ముంబై స్కోరు 180 దాటింది. 19వ ఓవర్‌లో వైశాక్ బౌలింగ్‌లో నమన్ రెండు సిక్స్‌లు, సూర్య రెండు బౌండ్రీలు సాధించడంతో మొత్తం 23 రన్స్ లభించాయి. ఆఖరి ఓవర్‌లో నమన్, సూర్యను అర్ష్‌దీప్ అవుట్ చేశాడు





# సవాళ్ల మధ్య కళావతి ప్రయాణం!

కీర్తి సురేష్ అలియాస్ కళావతి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఇప్పుడు తెలుగు, హిందీ, తమిళ్ అంటూ మూడు భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అదనంగా బాలీవుడ్ లో వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. కెరీర్ ఆరంభంలో విధించుకున్న నియమ నిబంధలను పక్కనబెట్టి పని చేస్తోంది. గ్లామర్ కం రొమాంటిక్ పాత్రలకు సైతం సై అంటోంది. ఇండస్ట్రీ తన నుంచి ఏ కోరుకుంటుందో వంద శాతం అదే ఇవ్వడానికి తన వంతు ప్రయత్నం చేస్తోంది.వివాహం తర్వాత ఎన్నో మార్పులు చేసింది. భర్త నుంచి అన్నిరకాలుగా మద్దతు లభిస్తోంది. దీంతో కీర్తి కెరీర్ లో మరింతగా ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి అన్ని రకాలు ప్రయత్నాలు చేస్తోంది. రేయింబవళ్లు షూటింగ్ ల్లో పాల్గొంటుంది. హైదరాబాద్ టూ ముంబై, చెన్నై అంటూ పరుగులు తీస్తోంది. అవసరమైతే రెండు షిఫ్టులు పనిచేస్తోంది. తాజాగా ఈ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ఒకేసారి మూడు భాషల్లో పనిచేయడం అన్నది ఎంతో సవాల్ తో కూడుకున్న పనిగా పేర్కొంది. అయినా నచ్చిన పనని మనస్పూర్తిగా స్వీకరించి పని చేస్తున్నట్లు తెలిపింది. ఇలా పనిచేయడం వల్ల నటనా ఫరిదిని విస్తరించినట్లు అవుతుందంది. కెరీర్ లో సవాళ్లు తనకు కొత్త కాదని...ఆరంభంలోనే ఎన్నో ఛాలెంజిగ్ రోల్స్ పోషించినట్లు గుర్తు చేసుకుంది.ఇప్పటికే టాలీవుడ్...కోలీవుడ్ లో ఫేమస్ అయిన నేపథ్యంలో బాలీవుడ్ సినిమాలపై మరింత ఏకాగ్రతతో పని చేస్తోంది. కొత్త అవకాశాలు వెతికి పట్టుకుంటుంది. %-%అక్క%-% అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఇందులో బోల్డ్ బ్యూటీ రాధికా ఆప్టేతో పోటీ పడి మరీ నటిస్తోంది. హిందీలో ఇటీవలే మరో చిత్రానికి ఒకే చెప్పింది. తమిళ్ లో %-%రివాల్వర్ రీటా%-% లో నటిస్తోంది. తెలుగులో మరో రెండు కొత్త చిత్రాలకు గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది.

# 15 మంది ఏఐ క్యారెక్టర్లతో "లవ్ యూ" సినిమా



ఏఐ సాంకేతికతతో నటీనటులు, క్యారెక్టర్ ఆర్టిస్టులు లేకుండానే సినిమా చిత్రీకరణ పూర్తి చేసి విడుదల చేయడం జరిగింది. హీరో హీరోయిన్లే కాకుండా ఇతర ఆర్టిస్టులు, మొత్తం 15 మంది ఏఐ క్యారెక్టర్లతో ఒక పూర్తి సినిమా ఇటీవల విడుదలైంది."లవ్ యూ" పేరుతో కన్నడ భాషలో విడుదలైన ఈ సినిమా ప్రపంచంలోనే తొలి ఏఐ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఏఐ సాంకేతికతతో అద్భుతం సృష్టించవచ్చని నిరూపించారు.ఈ సినిమా కోసం లేని నటులను సృష్టించడమే కాకుండా, ఒక అద్భుత మాయాలోకాన్ని ప్రేక్షకుల ముందు ఉంచింది ఏఐ. ఈ చిత్రంలో కనిపించే ఊళ్లు, కార్లు, రైళ్లు, చెట్లు చేమలు అన్నీ కల్పితమే. ఇది అంతా కృత్రిమ మేథస్సు చేసిన ఇంద్రజాలమే.సినిమాలో ఒక్క షాట్ కూడా కెమెరాతో చిత్రీకరించలేదు. తెర ముందు ఇలా మాయా ప్రపంచాన్ని సృష్టించడమే కాకుండా, తెర వెనుక ఈ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని, పాటలకు బాణీలను అందించింది కూడా కృత్రిమ మేథనే.అయితే సినిమా చూసి హీరో హీరోయిన్లపై అభిమానం పెంచుకునే ప్రేక్షకులకు, ఏఐ నటీనటులను చూడటం అంత ఉత్సాహాన్ని కలిగించకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

## మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్



పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కాకు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

## ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు



కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

# నటుడు కాకపోతే ధనుష్ మంచి చెఫ్!



సెలబ్రిటీ హెూదా...కోట్లాది మంది అభిమానం అందుకోవాలన్నా రాసి పెట్టి ఉండాలి. అది కొందరికి మాత్ర మే సాధ్యమవుతుంది. అనుకోకుండా ఇండస్ట్రికి వచ్చి స్టార్లు అయిన వాళ్లు ఉన్నారు. స్టార్ అవ్వాలని పరిశ్రమకి వచ్చి తిరిగెళ్లిపోయిన వాళ్లు ఉన్నారు. సక్సెస్ అన్నది కొందరికే. పరిశ్రమకొచ్చి సక్సెస్ అయితే అలాంటి వారందరినీ కారణజన్ములనే చెప్పాలి. కోట్ల రూపాయల సంపాదన...ఖరీదైన జీవితం... స్టేటస్.. అభిమా నం సాధ్యమయ్యేది కేవలం సినిమా ఇండస్ట్రీలో మాత్రమే.అందులోనూ తెలుగు, తమిళ ఇండస్ట్రీలో స్టార్ అయ్యాడంటే ఆ క్రేజ్ వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో కోలీవుడ్ నటుడు ధనుష్ ముందుకు ఓ ఆసక్తికర ప్రశ్న వెళ్లింది. నటుడు అయ్యారు కాబట్టి ఈ స్టేటస్ వచ్చింది. ఒకవేళ నటుడు కాకపోతే మీ జీవితం ఎలా ఉండేదని ప్రశ్నించగా.. మరో ఆలోచన లేకుండా మంచి చెఫ్ గా స్టార్ హెూటల్ లో ఉద్యోగం చేసేవాడినన్నారు. చిన్న తనం నుంచి వంట అంటే ఇష్టమట.వంటల్లో ప్రయోగాలు చేయడం అంటే చెప్పలేనంత ఇష్టమన్నాడు. చిన్నప్పుడు వంటింట్లో అమ్మ పక్కనే ఉండి వంట చేయడం అలవాటు అయిందన్నాడు. వంట విషయంలో తల్లికి మంచి సహాయకుడిగా ఉండేవాడుట. అలా వంట పనిలో బాగా నలిగినట్లు తెలిపాడు. అన్ని రకాల వంటలు చేయడం వచ్చు అట. ఇప్పుడు కూడా అప్పుడప్పుడు ప్రయోగాలు చేసి డాడ్ కి రూచి చూపిస్తానన్నాడు.ఒకవేళ ధనుష్ చెఫ్ అయితే చిత్ర పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయేది. బిర్యానీ చేయడంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా మాస్టర్. దోశెలు వేడయంలో రామ్ చరణ్ స్పెషలిస్ట్. రుచికరమైన నాన్ వెజ్ వంటకాలు తయారు చేయించడంలో ప్రభాస్ స్పెషలిస్ట్ అన్న సంగతి తెలిసిందే

# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్



హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ప్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి